విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఎమ్మెల్యేగా ఆదాలను ముఖ్యమంత్రిగా జగన్‌ను తిరిగిగెలిపించుకుందాం

విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వైఎస్ఆర్సిపి ప్రతినిధుల

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఐకమత్యంతో జయహో ఆదాల విజయహో ఆదాల జై జగన్ జై జై జగన్అంటూ నినాదించిన నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి ప్రతినిధులు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డిఆదేశాల మేరకు నెల్లూరు ఆత్మీయ సమావేశానికి నూటిక నూరు శాతం నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ ఆత్మీయ సమ్మేళనంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి అత్యంత బలమైన శక్తిగా ఉందని మరోసారి వైఎస్ఆర్సిపి శ్రేణులు రుజువు చేశారు. జయహో ఆదాలప్రభాకరెడ్డి అంటూని నాదిం చారు.ఇదే సమరోత్సహంతో 2024 లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి అఖండ మెజారిటీ రావడం ఖాయం అనే సంకేతాలు పార్టీ అధిష్టానంకు నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ప్రతినిధుల స్పష్టంచేశారు.

రైల్వే ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలి

ఎక్స్ ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలను పెంచాలి : జనరల్ మేనేజర్ కు ఏఐవైఎఫ్ నాయకుల వినతి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: రైల్వే ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, ఏఐవైఎఫ్ నాయకులు సోమవారం నెల్లూరు నగర రైల్వేటేషన్ జనరల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా మాట్లాడారు. రైళ్లలో ప్రయాణించే సామాన్య మధ్య తరగతి ప్రజలకు సరిపడా జనరల్ భోగీలు లేవని ఆరోపించారు. ప్రతినిత్యం సామాన్య, మధ్యతరగతి ప్రజలు గమ్యస్థానాలు చేరేందుకు జనరల్ బోగీలలో ప్రయాణిస్తూ, ప్రయాణికులతో కిక్కిరిస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల రిజర్వేషన్లు చేయించుకోలేని సామాన్య ప్రజలు, జనరల్ బోగీలో సీట్లు దొరక్క నిలబడడానికి కూడా చోటు లేని పరిస్థితిగా జనరల్ బోగీలో ఏర్పడిందన్నారు. బస్సులో ప్రయాణం చేయాలంటే డబ్బులు ఎక్కువ అని, ట్రెన్‌లో ప్రయాణం చేయాలంటే జనరల్ బోగీలు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. ఎక్స్ ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలను ప్రయాణికులకు తగ్గట్టు అదనపు భోగిలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధించి, నూతనంగా ప్రవేశ పెట్టిన వందేమాతరం ఎక్స్ ప్రెస్ టిక్కెట్ ధరలను తగ్గించాలని కోరారు. రైల్వే శాఖను ప్రైవేటీకరణ చేసే నిర్ణయాన్ని విరమించుకోవాలని, రైల్వే ప్రయాణికులకు భద్రత పెంచాలని కోరారు. రైల్వే క్యాంటీన్లలో ప్రయాణికులకు విక్రయించే ఆహార పదార్థాలు నాణ్యతతో ఉండాలని, ధరలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రయాణికులకు పరిశుభ్రంగా ఉండేలా బాత్రూములను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు వాహనాల మధు, గౌస్ భాష,బాదుల్లా, షబ్బీర్, పటాన్, సబ్జా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు అయ్యే వరకు జనంలోనే ఉండాలి

విశాలాంధ్ర - ముత్తుకూరు : 2024 ఎన్నికలు అయ్యే వరకు నేటి నుండి ప్రజల్లోనే ప్రతి వైసిపి కార్యకర్త ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెలిపినట్టు ఎంపీపీ గండవరం సుగుణ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సోమవారం విజయవాడ గాంధీ స్టేడియంలో నిర్వహించిన పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్ చైర్మన్లు, జడ్పిటిసి సభ్యులు, మండల పరిషత్ అధ్యక్ష ఉపాధ్యక్షులు, మండల సచివాలయ కన్వీనర్లుతో సభ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సభకు వెళ్లి తిరిగి సాయంత్రం మండలానికి చేరుకున్న ఎంపీపీ గండవరపు సుగుణ, జడ్పిటిసి సభ్యులు బందేలు వెంకటరమణయ్య లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడలో జరిగిన సభ విశేషాలు తెలిపారు ఎన్నికలు సమీపిస్తున్నాయని అయితే నేటినుండి మంత్రులు మొదలుకొని క్రింది స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరు పదవులతో సంబంధం లేకుండా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకొని వెళ్లి ప్రచారం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అలాగే మండలం నుండి పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, మండల సచివా లయాల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నపరెడ్డిలు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయండి

జిపిఎస్ ప్రతులను తగులబెట్టి నిరసన తెలియజేసిన బిటిఏ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : బిటిఏ నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దుర్మా ర్గంగా, ఇచ్చిన మాటని నిలబెట్టుకోకుండా, సిపిఎస్ రద్దు చేయకుండా ,జిపిఎస్ విధానాన్ని తీసుకు రావడాన్ని నిరసిస్తూ జిపిఎస్ ప్రతులను తగలబెట్టే కార్యక్రమం నెల్లూరు విఆర్సి కూడలి అంబెద్కర్ విగ్రహం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి బిటిఏ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅధికారంలోకి వచ్చినటువంటి వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పున: రుద్ధరిస్తామని హామీ ఇచ్చినటువంటి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేయకపోగా ఉపాధ్యాయులు ఉద్యోగులపై నిర్బం ధాన్ని ప్రకటించిందని వాపోయారు.బీటీఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్వేణు గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా జిపిఎస్ విధానాన్ని ఉద్యోగులపై రుద్దడం ఎంత మాత్రం ఆమోది యోగ్యం కాదని ,దానికి నిరసనగా ఈరోజు బహుజన టీచర్స్ అసోసియేషన్ దశల వారి కార్యక్రమంలో భాగంగా జిపిఎస్ ప్రతులను తగలబెట్టడం జరుగుతుందని తెలియజేశారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రకాలుగా ఉద్యోగులు, ఉపాధ్యా యులను ఇబ్బంది పెడుతుందని బహుజన టీచర్స్ అసోసియేషన్ ఉద్యమం కొనసాగిస్తుందని సిపిఎస్ రద్ధయ్యే వరకు పోరాడుతుందని ,రాష్ట్రంలోని ఉపాధ్యాయులు ఉద్యోగులు ఉద్యమాలకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు తర్వాత బి టి ఏ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ మాట్లాడుతూ హామీ ఇవ్వనటువంటి రాష్ట్రాలు సిపిఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తుంటే హామీ ఇచ్చి నటువంటి ఈ ప్రభుత్వం మాత్రమే రద్దు చేయకపోగా దుర్మార్గం అయినటువంటి జిపిఎస్ విధానము తీసుకురావడం అత్యంత హేయమైన చర్య, దీనికి ప్రభుత్వం మూల్యం చెల్లించాల్సిక తప్పదని హెచ్చరించారు.అనంతరం జిపిఎస్ జీవో ప్రతులను తగలబెట్టారు .ఈ కార్యక్రమంలో బిటిఏ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి మాల్యాద్రి , రాష్ట్ర కార్యదర్శి.మనోజ్ కుమార్ , కొమ్మల కృష్ణయ్య ,జిల్లానాయకులురాజశేఖర్,మల్లికార్జున,వెంకటేశ్వర్లు,హరి,రవిమాల్యాద్రి,సుబ్రహ్మణ్యంపాల్గొన్నారు.

పెనుబర్తిలో ఇంటివద్దకే డాక్టర్ జగనన్న ఆరోగ్యసురక్ష

విశాలాంధ్ర - రాపూరు: ఇంటింటా ఆరోగ్యం ఇంటి వద్ద కే డా క్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జగనన్న అరోగ్య సురక్షా క్యాంప్ రాపూరు మండలంలోని పెనుబర్తి సచివాలయంలో వైఎస్ఆర్ సీపీ సీనియర్ మండలనాయకులు కొ ప్పల లీలా మోహన్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో,రాపూరు మండల అభివృద్ధి అధికారి అప్పాజీ అద్వార్యాన జరిగిన కార్యక్రమ ములో ముఖ్య అతిథిలుగా రాపూరు మండల ప్రముఖులు సుదీర్ఘ రాజకీయ పాపకన్ను కుటుంబ సభ్యులైన మాజీ ఎ ఎంసి చెర్మన్ పాపకన్ను మధు సూదన్ రెడ్డి పాల్గొన్న కార్యక్ర మములో రాపూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేపి నాపి అరోగ్యకేంద్రం వైద్యాధి కారులు డాక్టర్ సూర్య దర్మేంద్ర, డాక్టర్ సుందర్శనమ్మలు డాక్టర్లు మమత,మధుసూధన రా వు,సి బ్బందితో ఎఎం ఎంలతో జగనన్న అరోగ్య సురక్షా క్యాం ప్ నిర్వహించిన కార్యక్రమంలో పాపకన్ను మధు సూదన్ రెడ్డి, కొప్పుల లీలా మోహన్ రెడ్డి మా ట్లాడుతూ, ఇంటింటా వైద్యం ఇంటింటికి డాక్టర్ అనే సంకల్పంతో ప్రజలందరూ ఆరోగ్యం గా వుండాలనె సంకల్పంతో తల పెట్టిన జగనన్న అరోగ్య సు రక్షా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారని,ప్రజలు కోసం అన్ని విధాలాగా సేవలంది స్తున్న జగనన్నను,అన్నిటికి తానున్నంటు ప్రజల మనిషిగా మన కోసం పాటు పడుతున్న తిరుపతి జి ల్లా అధ్య క్షులు,వెంకటగిరి నియేజకవర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో అత్యధిక మె జారిటీతో గెలిపించు కొందాం అని తెలియజేసారు.ఈ కార్యక్ర మములో వైఎస్ ఆర్‌సిపినాయకులు మాదమాల శ్రీహరిరెడ్డి,బండి శ్రీనివాసులరెడ్డి,దుగ్గి రెడ్డి నరసింహ రెడ్డి, వంకి వెలు ఆనందంరెడ్డి,బొడ్డు మధుసూదనరెడ్డి,కొత్తాపి పెంచల స్వా మి,ఎఎన్ఎం లు,సచి వాలయం సిబ్బంది,పంచాయతీ కార్యదర్శ లు,వాలంటీర్లు,అంగన్వాడి సిబ్బంది కార్యకర్తలు,ఆశా సిబ్బంది సచివాలయం పరిధి ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొ న్నారు.

ఎండియు సమస్యలు పరిష్కరించాలి : తాసిల్దార్‌కు వినతి

విశాలాంధ్ర - మనుబోలు : రేషన్ పంపిణీ ఎండియు ఆపరేటర్లు తమ సమస్యలు పరిష్కరించాలని తాహసిల్దార్ శివకృష్ణకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎండీయూ ఆపరేటర్ శివరామ మాట్లాడుతూ కొత్త వర్షన్ వచ్చినప్పటినుండి రేషన్ పంపిణీ కష్టతరంగా మారి ందని పేర్కొన్నారు. కాబట్టి తాత్కాలికంగా రేషన్ పంపిణీ నిలిపివేశామని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం ఇచ్చే జీతాలు తమకు సరిపోవడం లేదని ఆరోపించారు .అదేవిధంగా పేపర్ రోల్స్ ప్రభుత్వం ఇవ్వడం లేదని డీలర్లను అడిగితే చేతులుతేశారని తెలిపారు. సర్వర్ సమస్య వల్ల పది రోజుల్లో పంపిణీ చేయాల్సిన రేషన్ను నెలపొడుపున పంపిణీ చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలపై స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎనిమిది మంది ఎండియు ఆపరేటర్లు పాల్గొన్నారు.

11న మనుబోలు 20 కలువాయిలో జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : ఈనెల 11న మనుబోలు మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమాన్ని నిర్వహించనునట్లు జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఈనెల 20న కలువాయి మండల పరిషత్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ సమస్యలపై అర్జీలు అందించాలని కలెక్టర్ కోరారు.

అర్జీలపై ప్రత్యేకదృష్టి సారించి పరిష్కరించేలా కృషిచేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చే అర్జీలను సంతృప్తికరస్థాయిలో సకా లంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్, అధికారులను ఆదేశించారు.సోమవారం నెల్లూరు కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, జడ్పి సీఈఓ చిరంజీవితో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వ హించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన గడువులోగా పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. ఒకసారి వచ్చిన అర్జీ మళ్లీ మళ్లీ రాకుండా సమ స్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రభు త్వ శాఖల్లో వచ్చిన అర్జీలే మళ్లీ వస్తున్నాయని అలాంటి అర్జీల పై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అర్జీదారులను పిలిపించి పరి ష్కా రం చేయగలిగినవిచేయాలని, లేనిపక్షంలో ఎందువలన పరిష్కారం చేయలేకపో తున్నామో స్పష్టంగా దరఖాస్తుదారులకు తెలియచే యాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ, మెప్మా, హౌసింగ్ పిడిలు సాంబశివారెడ్డి, రవీంద్ర,నాగరాజు, డిపిఓ సుస్మిత, ఇరిగే షన్, ఎస్పిడిసిఎల్ ఎస్ఈ లు కృష్ణమోహన్, విజయన్, డీఈఓ గంగా భవాని, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, సోషల్ వెల్ఫేర్ డిడి రమేష్,జిల్లారిజిస్ట్రార్ బాలాంజనేయులు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు

తెలుగులో తీర్పుకి అభినందనలు

నెల్లూరు జిల్లా అభ్యుదయ రచయితలసంఘం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయ స్థానంలో తెలుగు వికసించింది. కొరుకుడు పడని న్యాయశాస్త్ర పదజాలాన్ని సరళమైన తెలుగులోకి తెచ్చి తీర్పును వెలువరించటం ద్వారా జస్టిస్ మన్మథరావు నేతృత్వంలోని ధర్మాసనం తెలుగుని ప్రజా భాషగా తీర్చిదిద్దేందుకు ఒక అడుకు ముందుకు వేయించ గలిగింది. ఈ ఘనవిజయానికి కారకులైన జస్టిస్ మన్మథరావుని నెల్లూరు జిల్లా అభ్యుదయ రచయితలసంఘం కృతజ్ఞతాభివాదాలు తెలియజేస్తోంది. గత జూన్ నెలలో తొలుతగా తెలంగాణా ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తులు జస్టిస్ సి. నవీన్‌రావు నేతృత్వంలోని ధర్మాసనం తెలుగులో తీర్పు వెలువరించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నుండి కూడా తెలుగు తీర్పు రావటంతో రాష్ట్ర హైకోర్టుల్లో మాతృభాషలకు ప్రాధాన్యత నివ్వాలనే సుప్రీంకోర్టు సూచనకు వాస్తవ అక్షర రూపం కలిగింది. అందుకు కారకులైన న్యాయమూర్తులకు ధన్యవాదాలు. తెలుగు భాషోద్యమం చిరకాలంగా ఎదురుచూస్తోన్న పరిణామం ఇది. ఈ తీర్పులు ఇతర న్యాయమూర్తులకూ ప్రేరణ నిస్తాయని. ఈ వరవడి కొనసాగి జిల్లా స్థాయిలో కూడ మరిన్ని తీర్పులు వెలువడుతాయనీ ఆశిస్తున్నట్టు నెల్లూరు జిల్లా అభ్యుదయ రచయితల సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ పెరుగు రామకృష్ణ , అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ ,డాక్టర్ కె కరుణశ్రీ , ఉపాధ్యక్షులు డాక్టర్ టేకుమళ్ళ వెంకటప్పయ్య టి వి రామకృష్ణ ,కార్యదర్శి అవ్వారు శ్రీధర్,యితర కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రాపూరులో రిలే నిరాహారదీక్ష

విశాలాంధ్ర - రాపూరు : జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ రిమాండ్ కు నిరసనగా రాపూరు లో సోమవారం చేపట్టిన రిలే నిరాహారదీ క్షలు 26వ రోజుకు చేరాయని టిడిపి మండల అధ్యక్షులు దం దోలు వెంకటేశ్వరరెడ్డి తెలియజెసారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతు చంద్రబాబు కి తోడుగా జనసేన, ఎంఆర్పిఎస్ నాయకులతో కలసిఒక నియం త పై పోరా టం కోసం మేము సైతం అని తె లుగుదేశం పార్టీ వెంకటగిరి మా జీ శాసన సభ్యు లు కురుగొండ్ల రామకృష్ణఆదేశాల మేరకు రా పూరు మండల కేంద్రం నందు ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్ష లో భాగంగా రాష్ట్రా కార్యద ర్శి మరియు వెంకటగిరి నియో జకవర్గ పరిశీల కులు జెన్ని రమణయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారని ఈకా ర్య క్రమములో తిరుపతి పార్ల మెంట్ ఉపాధ్యాక్షులు కొండ్లపూ డి రాఘవ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వులశివరామ కృష్ణ , రాష్ట్రా ఎసి సెల్ ఆర్గనైజషన్ పచ్చిగళ రత్నయ్య, పట్టణ అధ్యక్షులు ఏదోటి కోటేశ్వరరా వు ,తెలుగు మహిళా మండల అధ్యక్షురా లు చిల్లువూరి రమ ణమ్మ, మాజీ సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ బత్తిన శ్రీహరిరెడ్డి,మండల ఉప అధ్యక్షులు కాజ్జామో హిదిన్ మండల ప్రధాన కార్య దర్శి తూమాటి పెంచలయ్య, జన సై నికులు మండల జనసేననాయ కురాలు, వీరమహిళ కొండాపు రం కస్తూరి,మండల కాపు అధ్య క్షులు బుట్టా పెంచలయ్య,బెల్లం అంకయ్య,ఎంఆర్ పిఎస్ జిల్లా ధికార ప్రతినిధి గోవింద రంగ య్య,టిడిపి రాపూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చింత గుంట రాజా,సిరిపురం రాజా, అదురుపల్లి సర్పంచ్ కొమ్మి జంగం నాయుడు,తమిశెట్టి సాయి, మాజీ ఎఎంసి చేర్మెన్ కండె రమ ణయ్య, శంకర్, మధు నాయు డు, రంగారావు, గోవర్ధన్ రెడ్డి, రమేష్‌బాబు, గది అంకయ్య, పుల్లయ్య, వంగిలి సుబ్బయ్య, గోపి, పచ్చిగళ్ళ వెంకటేశ్వర్లు, దువురు శ్రీధర్ రెడ్డి, పూర్ణచ నాద్రారెడ్డి, వెలుగోను రమణారెడ్డి, దసయ్య, అమానులా, వసంత వేమయ్య, వెంకటేశ్వర్లు నాయుడు, తానంచర్ల కోటయ్య, వసంత్తయ్య,అల్లం వెంకటేశ్వర్లు,పార్టీనాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

కామాక్షితాయిని దర్శించుకున్న, స్టేట్ లీగల్ సెక్రటరీ

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం : మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మ వార్లను ఎపి స్టేట్ లీగల్ సర్వీసెస్ ఆథారిటి మెంబర్ సెక్రటరీ బబిత సోమవారం ఉదయం శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ శ్రీ పుట్టా లక్ష్మీ సుబ్ర హ్మణ్యం నాయుడు దంపతులు మరియు దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ విరుపావర్జుల గిరికృష్ణ అతిథులను ఆలయ మర్యాదలతో స్వాగతించి శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి, శ్రీ మల్లికార్జున స్వామి వారికి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి, శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు .తదుపరి అతిథులను శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదములు అందచేశారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు.

కామాక్షితాయికి బంగారు తిలకం బొట్టు



విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మ వార్లకు హైదరాబాద్ వాస్తవ్యులు పార్లపల్లి రవీంద్ర వాసవి దంపతులు శ్రీ కామాక్షితాయి అమ్మవారికి సుమారు 9 గ్రాములు 970 మిల్లీ గ్రాముల విలువైన బంగారు తిలకం బొట్టు భక్తితో సమర్పించారు. ఈ సందర్భముగా దేవస్థాన ఛైర్మన్ పుట్టాలక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు మరియు దేవస్థాన కార్యనిర్వహణాధికారి విరుపావర్జుల గిరికృష్ణ దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి, ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ అర్చకులు దాతలకు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం దాతలను శ్రీవార్ల శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదములు అందజేశారు.

నియోజకవర్గంలో అభివృద్ధి

మాటల్లో తప్ప చేతల్లో లేదు

- జనంలోకి జనసేన కార్యక్రమంలో సిద్దు విమర్శ

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గంలో అభివృద్ధి మాటల్లో తప్ప చేతల్లో లేదని నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు సిద్దు తెలిపారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన మాట్లాడుతూ కావలి మున్సిపాలిటీ పరిధిలో అవినీతికి అడ్డులేకుండా పోయిందని, ప్రభుత్వ భూములను దోచుకుని అక్రమ లేఅవుట్లు వేస్తున్న ప్పటికీ స్థానిక అధికారులు స్పందించడం లేదని తెలిపారు. 20 సంవత్స రాలనుండి కావలి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి ప్రధాన రోడ్డు లేదని, చినుకు పడితే అడుగు బయట పెట్టే పరిస్థితి లేదని తెలిపారు. ఇందిరమ్మ కాలనీ ప్రజలు నీటి సమస్యతో అల్లాడిపోతున్నారని, వారానికి ఒక్కసారి కూడా మున్సిపాలిటీ ట్యాంకర్ రావడం లేదని తెలిపారు. సమస్యల వలయంగా కావలి మున్సిపాలిటీ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రవీణ్, వహిద్, సాయి, చిన్నా, హరీష్, వెంకట కృష్ణ, మోహిద్, కొండయ్య, నరేష్ పాల్గొన్నారు.

మోడీ కాళ్ళు పట్టుకుని సీఎం జగన్ బయట తిరుగుతున్నారు

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: చంద్రబాబు అక్రమ అరెస్ట్ ని తీవ్రంగా ఖండిస్తూ... మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ సూచనల మేరకు... టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా టీడీపీ కార్యాలయం వద్ద బాబుతో మేము సైతం... దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్షలో పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, స్వచ్ఛంధంగా ప్రజలు పాల్గొని. బాబుతో నేనంటూమద్దతు తెలిపారు ఇందులో భాగం గా... కోటంరెడ్డి ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టారు. గేదె మెడలో పాలిచ్చే గేదెల్లారా.మీరన్నా పరిపాలించడం నేర్పండిఆర్థిక ఉగ్రవాదిగా ఉన్న జగన్మోహన్ రెడ్డికి. ప్రధాని నరేంద్ర మోడీ కాళు పట్టుకొని బెయిల్ మీద బయట తిరుగుతున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి విమర్శించారు.. పరిపాలించడం చేతగాని జగన్మోహన్ రెడ్డికి.. పరిపాలించడం నేర్పాలని గేదెలకు ఆయన వినతిపత్రం అందజేశారు.. అనంతరం అయన మీడియాతో మాట్లాడారు. లక్షల కోట్లు దోచుకుని పలు కేసుల్లో ప్రధమ ముద్దాయిగా ఉన్న జగన్ జైలు కి వెళ్లకుండామోడీ కాళ్ళ మీద పడి బెయిల్ తెచ్చున్నారని అయన ఆరోపించారు.. తన లాగే అందరూ అవినీతిపరులని జగన్ అనుకుంటూ ఉన్నాడని విమ ర్శిం చారు.. ఒక్క పైసా కూడా అవినీతికి పాల్పడని చంద్ర బాబుని అక్రమంగా.. కుట్రపూరీతంగా జగన్ జైలులో పెట్టించాడని మండి పడ్డారు.. శ్రీరామచంద్రుడు లాంటివాడే అరణ్యవాసం చేశాడనీ త్వరలోనే చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలో బయటికి వస్తాడని కోటంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చి నా జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన అన్నారు.. వచ్చే ఎన్నికల్లో గెలిచే దమ్ము లేక దున్నపోతు జగన్మోహన్ రెడ్డి ఇలాంటి కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడు తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.. 30 రోజులుగా చంద్రబాబు జైల్లో ఉన్నారనిఅయన అక్కడ ఉన్నా.. నిరంతరం రాష్ట్ర ప్రజల గురించే అయన ఆలోచిస్తూ ఉంటారని తెలిపారు.. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ తాళ్లపాక అను రాధ, రాష్ట్ర కార్యదర్శి రాజా నాయుడు ,నగర అధ్యక్షులు మామి డాల మధు,విజేత రెడ్డి,మాజీ కార్పొరేటర్ సత్య నాగేశ్వరావు,ఉచ్చి భువనేశ్వర ప్రసాద్ , కువ్వారపు బాలాజీ, మిధురిప్రశాం త్,జహీర్, కప్పిరశ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు

జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వరం

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలందరికీ ఓ వరం లాంటిదని నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెంచలయ్య అన్నారు సోమవారం మండలంలోని దామనమడుగు గ్రామంలో జడ్పీ పి హెచ్ఎస్ పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలించారు అనంతరం ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన అన్ని హెల్త్ సెంటర్లో పరిశీలించారు ల్యాబ్ టెస్ట్ మందులు పంపిణీ ఎన్సిడిసి డి డాక్టర్ కౌంటర్లు అంగన్వాడి కార్యకర్తలు ఏర్పాటుచేసిన పౌష్టికాహారం రిజిస్ట్రేషన్ కౌంటర్ నందు ఓపి ఇప్పటివరకు జగనన్న ఆరోగ్య సురక్ష ఎంతమంది చూపించుకున్నారు అని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు గ్రామంలో వైద్య సేవలు అందిం చడానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు గ్రామంలో ఏర్పాటు చేసిన హెల్త్ సెంటర్లకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు ప్రత్యేక వైద్య నిపుణులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం వారికి ఉచితంగా మందులు పంపిణీ జరిగిందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పెంచల శ్యామ్ పంచాయతీ కార్యదర్శి హమీద్ ఆర్థోపెడిక్ జనరల్ ఫిజీషియన్ గైనకాల జిస్ట్ పీడియాట్రిక్ డాక్టర్లు అహ్మద్ బాబు డాక్టర్ భరత్ డాక్టర్ నవీన్ డాక్టర్ ప్రత్యూష డాక్టర్ వినయ్‌కుమార్ వైద్య సిబ్బంది రెవెన్యూ సిబ్బంది ఏఎన్ఎంలో ఆశావర్కర్లుఅంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

నవోదయకు ఎంపికైన గురుస్థాన్ విద్యార్థులు

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్ : ఈ విద్యా సంవత్సరం నవోదయ ఆరో తరగతి ప్రవేశ పరీక్షలకు నిర్వహించిన పోటీ పరీక్షల్లో నెల్లూరు నగర ంలోని గురుస్థాన్ విద్యాసంస్థల నుంచి 8 మంది విద్యార్థులు హాజరుకాగా మొదటి జాబితాలో ఇద్దరూ రెండో జాబితాలో ముగ్గురు మొత్తం ఐదు మంది విద్యార్థులు ఎన్నికై తమ సత్తా చాటారు. దీంతో గురుస్థాల్లో సంబరాలే సంబరాలు అంబరాన్ని అంటాయి. నవోదయ ప్రవేశ పరీక్షలు 2023 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలు రెండవ జాబితాలో ముగ్గురు గురుస్థాన్ విద్యార్థులు విజయం సాధించినట్లు గురుస్థాన్ నిర్వాహక కరస్పాండెంట్ షేక్ మహమ్మద్ ఖాన్ తెలిపారు .నంది మండలం శ్రీ సాయి చేతన్, గొలుసు ఐశ్వర్య లక్ష్మి, ఉప్పు నిశిక ఏంజెల్, అనే విద్యార్థులు ఎంపిక కాగా వారిని అభినందించారు. ఈ సందర్భంగా గురుస్థాన్ నిర్వాహకులు విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. తమ విద్యార్థులు ఎంపిక కావడం పట్ల గురుస్థాన్ కరస్పాండెంట్ షేక్ మహమ్మద్ ఖాన్ , ప్రిన్సిపల్ షేక్ బిబి జాన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము నాణ్యమైన కోచింగ్ ఇస్తున్నామని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నూతన విద్యా విధానంతో విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి కల్పిస్తున్నామని చెప్పారు. తమ వద్ద కోచింగ్ తీసుకున్న విద్యార్థులు భవిష్యత్తులో ఎన్నో విజయాలను సాధిస్తూ మన దేశ అభివృద్ధికి దోహద పడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. నవోదయ మొదటి జాబితాలో ఇద్దరు విద్యార్థులు సిరిలాస్య గౌతమ్ రెడ్డి ఎంపిక కావడానికి గుర్తుచేస్తూ తాము ఎనిమిది మంది విద్యా ర్థుల కు తర్ఫీదు ఇవ్వగా ఐదు మంది విద్యార్థులు విజయం సాధిం చడం పట్ల తమకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

వెలమ సంఘం ఆధ్వర్యంలో మహిళలకుకుట్టు మిషన్లను

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్: వెలమ సంఘం ఆధ్వర్యంలో వేముల చేడు రమేష్ బాబు, ప్రొప్రైటర్, గోపాల్ కుట్టు మిషన్స్ నెల్లూరు వారి ఆర్థిక సహాయంతో టైలరింగ్‌పై ఆధారపడిన పేద, వెలమ మహిళలకు ఎనిమిది కుట్టు మిషన్లను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమం జి జి హెచ్ ఎదురుగా వెలమ సంఘ భవనంలో జరిగినది. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి వెలమ సంఘం అధ్యక్షులు.పెనుబల్లి సీతారామ నాయు దు మాట్లాడుతూ తమ సంఘం ద్వారా నిరుపేద మరియు వితంతు వులైన టువంటి మహిళలను జిల్లా నలుమూలల నుండి వారి ఇంటి స్థితిగతులను స్వయంగా తాను వెళ్లి పరిశీలించి వారి ఎంపికను చేయ డం జరిగిందని తద్వారా నిజమైన లబ్ధిదారులకు కుట్టు మిషన్ ఇచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. గతంలో కూడా రమేష్ బాబు ద్వారా కొన్ని కుట్టుమిషన్లు తమ సంస్థకు అందాయని భవిష్యత్తులో కూడా వారి సేవలు వెలమ సంఘానికి అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నిరుపేద వెలమ విద్యార్థినీ, విద్యార్థులకు వెలమ సంఘం తరఫున స్కాలర్షిప్పుల పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా దాత వేములచెడు రమేష్ బాబు ను వెలమ సంఘం ఆధ్వర్యంలో చిరు సత్కారాన్ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్ వెలమ సంఘం. కోశాధికారిజలదంకి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర - జలదంకి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని జలదంకి ఎంపీడీవో శ్రీధర్ బాబు తెలిపారు. కార్పొరేట్ వైద్యశాల డాక్టర్లతో పలు అనారోగ్యం బారిన పడిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ప్రభుత్వమే మందులు పంపిణీ చేస్తుందన్నారు. సోమవారం చామదల సచివాలయం ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వాలంటీర్లు, ఆశాలు ,వైద్య సిబ్బంది గత 20 రోజులుగా పంచాయతీ పరిధిలో ఇంటింటా సర్వే నిర్వహించి, అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి, టోకెన్లు ఇచ్చామని, పరీక్షించి,వైద్య సేవలు అందించడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ అందరినీ ఆకట్టుకుంది. అంగన్వాడి కార్యకర్తలు పౌష్టికాహారం గురించి తెలియజేస్తూ, గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహార కిట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పలుకూరి సీతారామమ్మ, డాక్టర్లు శ్రీనివాసులు, సుజిత్, పద్మజ, రెడ్డి రాజేష్, హరి ప్రసాద్, మండల హెల్త్ కమ్యూనిటీ ఆఫీసర్ ఆర్ సోమేశ్వరరావు, వైసిపి నాయకులు పసుపులేటి ప్రసాద్, సచివాలయాల కన్వీనర్ చిన్న లక్ష్మీ నర్సారెడ్డి, పంచాయతీ సెక్రటరీ బుజ్జమ్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు అన్నవరం పంచాయతీ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - జలదంకి: నేడు అన్నవరం పంచాయతీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్సిపి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొంటారన్నారు. మండల ంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతిని ధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పాఠశాల పనులు త్వరగా పూర్తిచేయండి: ఆవాజ్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: మైనారిటీ గురుకుల పాఠశాలను వీలైనంత త్వరగా పూర్తిచేసి విద్యార్థులు ఆటోనగర్ నుంచి అక్కచెరువుపాడుకు మార్చే విధంగా చర్యలు చేపట్టాలని ఈరోజు గ్రీవెన్స్ డే లో ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ 2019లో నెల్లూరు జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ వారు ఆవాజ్ జిల్లా కమిటీకి 2020 మే లో పనులు పూర్తి అవుతుందన్న పంపిన లెటర్‌ని కలెక్టర్‌కి ఇచ్చి గుర్తు చేయడం జరిగింది. రాష్ట్రంలో వచ్చే సంవత్సరంలో ఎన్నికలు ఉన్నందున కోడ్ వచ్చే ముందే పనులు పూర్తిచేయాలని విన్నవించ జరిగింది. మూడు నెలల్లోగా గురుకుల పాఠశాల పూర్తయ్యే విధంగా చూడాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాడు నేడు కింద వీలైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేసేదానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ విలేకరు లతో మాట్లా డుతూ మైనారిటీ గురుకుల పాఠశాల నెల్లూరు జిల్లాలో సొంత భవనం ఏర్పాటు ఒక కల ఉన్నప్పటికీ దానిని సాధించుకునేందుకు ఎన్నో పోరా టాలు చేయవలసి వచ్చింది. తర్వాత 2017లో అక్కచెరువు పాడు 15 కోట్ల రూపాయలతో మైనార్టీ గురుకుల పాఠశాల పనులు మొదలుపెట్టి, 2019 వరకు మైనారిటీ గురుకుల పాఠశాల పనులు త్వరగా జరిగిన ప్పటికీ 20 19 తర్వాత నుంచి ఏ మాత్రం కూడా ముందుకు సాగలేదన్నారు. ప్రస్తుతం ఉన్న ఆటో నగర్‌లో ఉన్న గురుకుల పాఠశాల లోని విద్యార్థులు కాలుష్యం వలన తీవ్రఇబ్బందులు పడుతున్నారు. కావున తమరు మైనారిటీ గురుకుల పాఠశాల పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దయచేసి వీలైనంత త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ని కోరడం జరిగిందన్నారు. మూడు నెలల్లో నిర్మాణం పూర్తి కాకపోతే అన్ని ప్రజా సంఘాలతో కలిసి గురుకుల పాఠశాల కొరకు ఐక్య ఉద్యమాన్ని చేపడ తామన్నారు. మైనారిటీ నాయకులు జియా ఉల్ హాక్ మాట్లాడుతూ ఆటో నగర్‌లో గురుకుల పాఠశాలలో చదువుకునేం దుకు ఇబ్బందులు తీవ్ర కాలు ష్యంతో ఇబ్బంది పడుతున్నారని వారి చదు వులకు ఆటంకం కలగ కుండా ప్రభుత్వం వీలైనంత త్వరగా దీన్ని పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్‌చాన్ బాషా, మహమ్మద్ సర్దార్ అహ్మద్, షేక్ ఫయాజ్, షేక్ మీరా, షేక్ ఉస్మాన్,షేక్‌ఫ యాజ్, ఇన్సాఫ్‌జిల్లా అధ్యక్షులు అహమ్మద్ బాషా పాల్గొన్నారు.

ఫలించిన పెనుబర్తి ప్రజల కల

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండ లంలోని తెలుగు గంగ ముంపు గ్రామ మైన పెనుబర్తి ప్రజలకు కొత్తగా నివాస స్థలాలు ప్రభుత్వ చూపించినప్పటికీ 16 సంవత్సరాలకు స్థానిక వైఎస్ ఆర్ సిపి నాయకులు కొప్పల లీలా మోహన్ రెడ్డి నిరంతర కృషి తో మండల వైఎస్ ఆర్సీపి ప్రము ఖులు పాపకన్ను మధు సూదన్ రెడ్డి నేనున్నానంటూ వేంక టగిరి నియేజ కవర్గ కన్వీనర్ నేదురు మల్లి రాంకుమార్ రెడ్డితో పట్టు బట్టిపెనుబర్తి గ్రామ ప్రజలకు 780 కుటుం బాలకు స్థిర నివాసస్థలాల పట్టాలను ప్రభుత్వం మంజూరు చేయించారని స్థానికులు మండల వైఎస్ ఆర్ సిపి నాయకులు కొప్పల లీలా మోహన్ రెడ్డి తెలియజెసారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వెంకటగిరి నియోజవర్గ సమన్వ యకర్త నేదురుమల్లి రవికుమార్ రెడ్డి రాపూరుమండ లంలోని పెనుబర్తి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పాపక న్ను మధు సూదన్ రెడ్డి, లీలా మోహన్ పెనుబర్తిలోని ప్రతి గడపకు వెళ్లిన నేదురుమల్లిరామ్‌కుమార్ రెడ్డికి ప్రజలు గత 15 సంవత్సరాలుగా ప్రభు త్వ అధికారులు దృష్టికి ఎంఎల్‌ఏ లకు చెప్పిన చేయలేదనితెలియచెయడంతో ,ఈ విషయం పై పాపకన్ను మధురెడ్డి,లీలా మోహన్‌రెడ్డి తెలియజేసి వుండ డంతో పట్టుబట్టి 780 కుటు ంబాలకు స్థిర నివాస స్థలాల పట్టాలను మం జూరు చెయించారని మొదటి విడతగా ఈ రోజు 50 మందికి పట్టాలు అంద జేసారు. ఈ సందర్భ ంగా పెనుబర్తి ప్రజలు నేదురుమల్లి రాంకుమా రెడ్డికి, పాపకన్ను మధుసూదన్ రెడ్డికి, లీలా మోహన్ రెడ్డికి హృదయం పూర్వక ధన్యవాదాలు తెలియజెసారు. వీరితో పాటుఎంపిండిఓ అప్పాజీ, దుగ్గిరెడ్డి నరసింహారెడ్డి,మాదమాల శ్రీహరి రెడ్డి, బండి శ్రీనివా సుల రెడ్డి పాల్గొన్నారు.

పురిణిలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - అల్లూరు: మండల పరిధిలోని పురిణి పంచాయతీలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీదేవి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేప ట్టిన టువంటి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య బృం దం పాల్గొని సుమారుగా 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలు సలహాలు ఇచ్చి మందులు పంపిణీ చేశారు కార్యక్రమంలో తహ్సీల్దార్ చంద్రశేఖర్ పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రభాకర్ డాక్టర్ ఎన్ నవీన్ సర్పంచ్ మైనంపాటి స్వాతి ఉప సర్పంచ్ తాండ్ర శ్రీనివాసులు మాజీ ఎంపీ టీసీతాండ్రమల్లి కార్జున్‌సచివాలయం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర - ఉలవపాడు : రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాఠశాలల తనిఖీలలో భాగంగా సోమవారం నాడు మండల పరిధిలోని పెద్దపట్టపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిప్యూటీ ఈవో శ్రీనివాసరావు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని పలు రికార్డులను తరగతి గది నైపుణ్యాలను 10వ తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు ఇక్కడ పరిశీలించిన నివేదిక తదుపరి నెల ఆరో తారీకు లోపు డీఈఓ సమర్పించవలసి ఉంటుంది దాని పదవ తారీఖున పరిశీలించిన డీఈవో సిఎస్సి లో నివేదిస్తారు.అయితే పరిశీలనలో పాఠశాల ప్రధానోపాధ్యాయుని పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసి ప్రశంసించినట్టు సమాచారం.

అదానీ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం దాసోహం

- సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య

విశాలాంధ్ర - కావలి: రాష్ట్ర ప్రభుత్వం అదానీ కంపెనీకి దాసోహం అయ్యి విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచేసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య ఆరోపించారు. సోమవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు, మెయింటనెన్స్ చార్జీల పేరుతో ఎప్పుడో 2014 లో వాడుకున్న విద్యుత్‌కు ఇప్పుడు చార్జీలు వెయ్యడం బాధాకరమన్నారు. రూ.500 బిల్లు కట్టే వినియోగదారుడు ప్రస్తుతం రూ.1500 నుండి రూ.2000 వరకు బిల్లు కడుతున్నాడని తెలిపారు. స్మార్ట్ మీటర్ల రేటును భారీగా పెంచి అదానీకి రాష్ట్ర ప్రభుత్వం కట్టబెడుతుందని, బీజేపీ పాలిత రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్ రేటు రూ.6 వేలు, రూ.7 వేలు ఉంటే మన రాష్ట్రం లో మాత్రం మీటర్ రూ.18 వేలుగా నిర్ణయించారని, దానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడం దుర్మర్గామన్నారు. అధికారంలోకి రాక ముందు ఒకలా, వచ్చాక మరోలా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవర్తిస్తున్నాడని తెలిపారు. విద్యుత్ ఉద్యమం చంద్రబాబు ను అధికారం నుండి దూరం చేసింద నేది వైసీపీ ప్రభుత్వం మరచిపోకూ డదన్నారు. రైతుల వ్యవసాయ మోటర్లకు కూడా మీటర్లను ఏర్పాటు చేస్తు రైతుల నడ్డి విరుస్తుందన్నారు. ఈ నెల 9వ తేదీ నుండి 16వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో వామపక్షాల ఆధ్వర్యంలోప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. స్మార్ట్ మీటర్లు బిగించకూడదని, పాత పద్ధతుల్లోనే వసూలు చేయా లని, అలాగే ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీలకు జగన్ మోహన్ రెడ్డి అధికా రంలోకి రాకముందు ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని, వ్యవసాయానికి కూడా ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కె. నాగరాజు, సిపిఐ జిల్లా రైతు సంఘం నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు రావాలి

- రిలే నిరాహారదీక్షలో టిడిపి శ్రేణులు

విశాలాంధ్ర - కావలి: రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు రావాలని టిడిపి నేతలు తెలిపారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కావలి నియోజకవర్గ టిడిపి పార్టీ కార్యాలయం వద్ద టిడిపి పార్టీ కుటుంబ సభ్యుల రిలే నిరాహార దీక్షలు ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానా యుడు ఆదేశానుసారం సోమవారం జరిగాయి. దీక్షలో పాల్గొన్న టిడిపి శ్రేణులు "మేము సైతం - బాబు కోసం", "సైకో పోవాలి- సైకిల్ రావాలి", "తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి", "మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి", అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడు ని 31 రోజులుగా జైలులో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర భవిష్యత్తు మీద అవగాహన కలిగి భవిష్యత్తు అవసరాల కోసం ఏమి చేయాలో తెలుసుకుని ముందుగా అడుగులు వేయడమే అసలైన నాయకత్వ లక్షణాలు అని, వాటిని ఈ రాష్ట్రంలో చంద్రబాబు మాత్రమే చేయగలరని, అందుకే తిరిగి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేసుకునే వరకు ప్రతీ ఆంధ్రుడు బాధ్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షుడు గుత్తి కొండ కిషోర్ బాబు, మంచాల ప్రసాద్, తదితర నేతలు పాల్గొన్నారు.

20 రూపాయలు వెల్ఫేర్ స్టాంపుని రద్దుచేయాలి

-- న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలు --

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ వారు కోర్ట్ నందు దాఖలు చేయు ప్రతీ పిటిషన్ పైన 20 రూపా యల వెల్ఫేర్ స్టాంపును అంటించాలని తీసుకున్న ఏక పక్ష నిర్ణయానికి వ్యతిరేకంగా కందుకూరు రెవెన్యూ డివిజన్ ఆఫీస్ ఎదురుగా కందుకూరు న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది.రూపాయి విలువగల స్టాంప్ నందు 20 రూపాయలు స్టాంప్ కూడా కలిపి వేయమని ప్రకటిం చినందున, అది సామాన్య ప్రజానీకానికి ఇబ్బందికరంగా ఉంటుం దని, తక్షణమే ఆ ఉత్తర్వులను రద్దు పరచవలసినదిగా న్యాయవాదులు డిమాండ్ చేస్తున్నారు. సదరు నిరాహారదీక్ష కందుకూరు న్యాయవాదులు సంఘం అధ్యక్షులు మామిడిపల్లి మల్లికార్జున రావు, సీనియర్ న్యాయవాదులు బెజవాడ కృష్ణయ్య చౌదరి, సన్నేబోయిన శ్రీనివాస్ నాయుడు, బెత్తేటి భాస్కర్ రావు, బక్క మంతల వెంకటేశ్వర్లు, కొత్తూరు హరి కోటేశ్వరావు, పండిట్ సంపత్ కుమార్, టి వెంకటేశ్వరావు, దారా మాధవరావు, సింహాద్రి మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు

ఇంటూరి సారథ్యంలో 27వ రోజు రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కొనసా గుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 27వ రోజుకు చేరాయి. దీక్షలో పాల్గొన్న కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు మాట్లా డుతూ రాష్ట్రంలో చీకటిపాలన నడుస్తోందని, సైకో పాలనలో ప్రజ లంతా అల్లాడిపోతున్నారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు త్వరలోనే కడిగిన ముత్యం లాగా జైలు నుంచి బయటికి వస్తారని మల్లేశ్వరరావు చెప్పారు. చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావటం ఖాయమని, జగన్మో హన్ రెడ్డి గ్యాంగ్ భరతం పడతారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తెలి విగా ఆలోచించి ఓటు వేయాలని, తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం బాగు పడుతుంది అన్న విష యాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నాయకులు కంద్రా మాల్యాద్రి, నాదెళ్ల వెంకట సుబ్బారావు, చిలకపాటి మధుబాబు, గోచిపాతల మోషే, బెజవాడ ప్రసాద్, తల్లనేని సుబ్బారావు, సుదర్శి శ్రీనివాసులు, దివి మాధవరావు, రావుల రవి, లక్కంరాజు నరేష్, నాగరాజు, చుండూరి శ్రీను, షేక్ సలాం, షేక్ ఫిరోజ్, షేక్ షరీఫ్, మాదాల రవి, దువ్వూరి రమేష్, లింగాబత్తిన మా ల్యాద్రి, దారా శ్రీనివాసులు, మనికే మాల్యాద్రి, రామ్మూర్తి, మహిళా నాయ కులుకంసాని మయూరి, ద్రాక్షాయని ఇతర నాయకులు పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

-ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

విశాలాంధ్ర -నెల్లూరు సిటీ: విద్యారంగ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలను ప్రభుత్వం అలంబి స్తుందంటూ నినాదాలతో విద్యార్థులు హోరెత్తించారు. పోలీసులు ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీవో నెంబర్ 77 నీ తీసుకువచ్చి పిజి విద్యార్థులకు, ఫీజు రీయింబర్స్మెంట్ ను వైసిపి ప్రభుత్వం దూరం చేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. పూర్తిగా విద్యార్థుల పట్ల వైసీపీ ప్రభుత్వం వ్యతిరేక విధానాలు ఆలంబిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ విద్య వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వసతి గృహాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పేద, బడు గు బలహీన వర్గాల విద్యార్థులని తెలిపారు. అలాగే జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా ప్రభుత్వ అంతర్యం ఏమిటి అని ప్రశ్నిం చారు. నిరుద్యోగ, విద్యార్థి వ్యతిరేక పాలనకు చరమగీతం పాడే సమయం దగ్గర లోనే ఉందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం విద్యార్థుల సమ స్యలు పరిష్కరించి, జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలువురు విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసినట్టు సమాచారం. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నెల్లూరు జిల్లా కన్వీనర్ అశోక్ రెడ్డి, నెల్లూరు నగర కార్య దర్శి రాహుల్, బాగ్ కన్వీనర్లు ప్రవీణ్, త్రినాథ్, మణికంత తదితరులు పాల్గొన్నారు.

హక్కుల కార్యకర్త నర్గీస్‌కు నోబుల్ శాంతి పురస్కారం అత్యంత హర్షణీయం

------ కావలి ఉమెన్ ఫోర్స్ ------

విశాలాంధ్ర - కావలి: హక్కుల కార్యకర్త నర్గీస్ కు నోబుల్ శాంతి పురస్కారం అత్యంత హర్షణీయమని కావలి ఉమెన్ ఫోర్స్ తెలిపింది. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం నోబుల్ శాంతి పురస్కారం ఇరాన్లో ఖైదుచేయబడిన మానవహక్కుల కార్యకర్త, నర్గీస్ మొహమ్మద్ కు దక్కిందన్నారు. ఇరాన్ లో మహిళల అణచివేతకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటానికి, మానవహక్కుల పరిరక్షణ, అందరికీ స్వేచ్ఛ కోసం ఆమె సాగించిన ఉద్యమానికి లభించిన అవార్డు ఇది అన్నారు. నర్గీస్ ప్రస్తుతం జైలులో ఉన్నారన్నారు. ఇరాన్ ప్రభుత్వం ఆమెను ఇప్పటికి 13 సార్లు అరెస్టు చేసి జైలుశిక్ష విధించిందని, ఐదుసార్లు దోషిగా చేసి 31 ఏళ్ళు జైలుపాల్జేసిందని,164 కొరడాదెబ్బలు కూడా ఆమె ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయలేదన్నారు. మహిళలు - జీవితం- స్వేచ్ఛ నినాదాలతో పోరాడుతూ, న్యూయార్క్ టైమ్స్ కు వ్యాసాలు వ్రాసేదని తెలిపారు. భారతదేశం వంటి లౌకిక రాజ్యాలలోనే మైనారిటీ మతస్థులకు, అందునా మహిళలకు హక్కులు హరించబడుతుంటే, మతరాజ్యమైన ఇరాన్ లో మహిళలకు సాటి మానవులుగా కూడా గుర్తింపు ఉండదన్నారు. హక్కుల అణచివేత విపరీతమన్నారు. మహిళా స్వేచ్ఛ , విద్య, ఉపాధి, చివరకు ఉనికే ప్రశ్నార్థకమౌతుందన్నారు. అటువంటి చోట రాజ్య దుశ్చర్యలకు ఎదురొడ్డి, మహిళలెందరో తమ స్వరాలను వినిపించి జీవితాలను ఫణంగా పెట్టి కుటుంబాలకు దూరంగా లక్ష్యసాధనకోసం జనంతో కలసిపోతుంటారన్నరు. కొందరు ప్రాణాలు కోల్పోతే, మరిందరు జైళ్ళలో మగ్గిపోతుంటారన్నారు. అలాంటివారిలో ఒకరే ఇరాన్ మహిళా హక్కుల పోరాట వీరవనిత, నర్గీస్ మహమ్మదీ అని, 122 ఏళ్ళ నోబుల్ చరిత్రలో శాంతి బహుమతి పొందిన 19వ మహిళైన నర్గిస్ అవార్డు ప్రకటనా సమయానికి జైలుశిక్ష అనుభవిస్తూ ఇరాన్, టెహ్రాన్ జైలులో ఉన్నారన్నారు. రచయితగా, మానవహక్కుల కార్యకర్తగా, డిఫెండర్స్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ గా ఉన్న నర్గిస్ విద్యార్థిని దశనుండే సంచలనాత్మక వ్యాసాలను వివిధ పత్రికలకు వ్రాసారన్నారు. మానవ - మహిళాహక్కులకోసం , జైలులో మహిళాఖైదీలపై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా పోరాడుతున్నవీరవనిత నర్గిస్ మొహమ్మద్ కు ఈ ఏడు నోబుల్ శాంతిబహుమతి రావడంయావత్ ప్రపంచ మహిళలకు, మానవహక్కుల వీరులకు, మహిళాభ్యుదయ సంస్థలకు వచ్చిన పురస్కారంగా భావిస్తూ, మహిళలు ఆమెను స్ఫూర్తి గా తీసుకుని నేడు సమాజంలో మహిళలపై జరుగుతున్న మృగాళ్ళదాడులు, హక్కుల హననాలను గర్హిస్తూ, మహిళలు ఐక్యపోరాటాలకు ముందుండాలని కావలి ఉమెన్ ఫోర్స్ పిలుపునిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ సి.శారద, ప్రెసిడెంట్ యస్. ప్రభావతి, కార్యవర్గ సభ్యులు ఫాతిమా, నూర్జహాన్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

పెంచిన కరెంటు చార్జీలు వెంటనే తగ్గించాలి

- సిపిఐ నెల్లూరు నగరకార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పెంచిన కరెంటుచార్జీలు తగ్గించే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 9 నుండి16 తేదీ వరకు పోరాటాలు చేస్తామని సిపిఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి తెలిపారు. సోమవారం నెల్లూరు నగర సమితి ఆధ్వర్యంలోసిపిఐ కార్యాలయం నుండి సంతపేట సెంటర్ వరకు పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని వినూత్నంగా లాంధరులతో ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా సంతపేట సెంటర్లో జరిగిన నిరసనకార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్రసాయి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎన్నికలు అయిన తర్వాత అధికార దాహంతో ఇచ్చిన హామీలు మర్చిపోవడం సిగ్గుచేటు ఉచిత కరెంటు ఇస్తానని నమ్మబలికి ఇవాళ స్మార్ట్ కరెంట్ మీటర్ల పేరుతో సర్వీస్ ఛార్జీలు సర్చార్జీలు విధిస్తూ ప్రజలపై దినవు భారాన్ని మోపుతున్నారని పరిగెల సాయి విమర్శించారు ఈరోజు సామాన్య మానవుడు తన ఇంటికి అయిన కరెంటు చార్జీలకు అదనంగా ఈ ఈ మొత్తాన్ని కట్టలేకచాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ స్మార్ట్ మీటర్ల తయారీ బాధ్యత ఆదానికి అప్పగించి ప్రజల సొమ్ము దోచుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు బిజెపి తానా అంటే తందానా అనే జగన్మోహన్ రెడ్డికి తను చేసే తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లి కరెంటు చార్జీలు తగ్గేవరకు పోరా టాల ద్వారా తగిన బుద్ధి చెప్పి 2024 ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వి రామరాజు, సిఐ నెల్లూరు నగర సమితి నాయకులు వాటంబేటి నాగేంద్ర, ముక్తియార్, ప్రత్యుష్ ,సతీష్,బట్టా శ్రీనివాసులు స్టాలిన్, శ్రీనివాసులు రెడ్డి, లజపతి రాయ్ , నెల్లూరు రూరల్ సిపిఐ సహాయ కార్యదర్శి ఆదినారాయణ, లీలామో హన్, తదితరులతోపాటు నగరంలోనిపలుశాఖ కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

దళితులపై అగ్రవర్ణాలు చేస్తున్న దౌర్జన్యాలు ఆపాలి

- దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి

విశాలాంధ్ర - కావలి: వినాయక చవితి సందర్భంగా గ్రామోత్సవంలో జరిగిన చిన్న సంఘటన ఆధారంగా దగదర్తి మండలంలోని దళితులపై అగ్రవర్ణాలు చేస్తున్న దౌర్జన్యాలను వెంటనే ఆపాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి డిమాండ్ చేశారు. సోమవారం కావలి పట్టణంలోని బ్రిడ్జి సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద దగదర్తి దళితులు, మహిళలు వందలాది మంది నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ సంఘటన జరిగినప్పటి నుంచి గ్రామంలోకి దళితులను రానివ్వకపోవడం, వారిని భయభ్రాంతులకు గురి చేయటం, కులాల మధ్య కొందరు చిచ్చు పెట్టడం చేస్తున్నారని, వారిని కట్టడి చేయకపో వడం వలన అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తున్నామని తెలిపారు. ఉభయ వర్గాలపై కేసులు నమోదు చేయని విషయంపై కూడా పోరాటాలు చేయాలని నిర్ణయించుకున్నామని అన్నారు. ఈ విషయంపై కావలి రూరల్ సిఐ రాజేష్ ఆధ్వర్యంలో కమిటీగా ఏర్పడి డిఎస్పి వద్దకు వెళ్లామని, డీఎస్పీతో చర్చించామన్నారు. కులాల మధ్య కొట్లాట పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు పరిష్కరిస్తామని, దౌర్జన్యాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు చెప్పారని తెలిపారు. కుల సామరస్యతను దెబ్బ తీస్తే కఠిన చర్యలు తీసుకుం టారని, దౌర్జన్యం ఎవరు చేశారో గుర్తించి పరిష్కారం చేస్తామని, 12వ తేదీ ఇరువు వర్గాలను పిలిపించి కావలిలో శాంతి కమిటీని వేసి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని, గొడవలు చేసేవారి పట్ల కఠినంగా వ్యవహరి స్తామని, ఏ కులం వారు తప్పు చేసినా శిక్షిస్తామని, ఇకపై గ్రామంలో వినాయకుని విగ్రహం ఏర్పాటుకు అనుమతులు లేనట్లుగా తెలియజేసి నట్లుగా చెప్పారన్నారు. ఇరువర్గాలతో చర్చించి పోలీస్ పికెటింగ్ తీసివే స్తామని డిఎస్పీ తెలిపారన్నారు. డీఎస్పీ వెంకటరమణ సమస్యను పరిష్కరిస్తామని చెప్పడంతో ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ రాష్ట్ర నాయకులు పొంగులూరు ప్రసాద్, ఎల్లు సాల్మన్ రాజ్, జూపుడి కిరణ్ కుమార్, జూపుడి మల్లయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నివారించాలి

విశాలాంధ్ర - కావలి: శారీరక, మానసిక పరిపక్వత లేని మైనర్లకు బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను నివారించాలని స్థానిక వెంగళరావునగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ రమ్య తెలిపారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకము క్రింద డాక్టర్‌రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని వెంగళరావునగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో సోమవారం గర్భవ తులకు , బాలింతలకు డాక్టర్ రమ్య వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమ్య బాల్య వివాహాల వలన నష్టాలను వివరిం చారు. గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, రక్తహీనత లేకుండా చూసుకోవాలని, ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మ నివ్వాలని కోరారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోద యవారు ఐరన్ ఫోలిక్ సిరప్‌లు, కాల్సియం, విటమిన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహ రరెడ్డి,డైరెక్టర్‌కూనంతాతిరెడ్డి, సామాజికకార్యకర్తయం.మాలకొండారెడ్డి,కమ్యునిటిఆర్గనైజర్‌ప్రసాద్,సూపరవైజర్‌సుగుణమ్మ, ఎ.యన్. యం లు, ఆషావర్కర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

నగర పంచాయతీలో స్పందన కార్యక్రమం



విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ కార్యాలయంలో జరిగినటువంటి స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, ఆర్జీలకు సంబంధించిన విషయాలను ఆయా సం బంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యలను పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించిన మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి గారు. స్పందన కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కార వేదిక అని ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ తో పాటు మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి గారు పాల్గొన్నారు.

స్పందన అర్జీదారులకు భోజనం పంపిణీ

విశాలాంధ్ర - కావలి: తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చే స్పందన అర్జీదారులకు ఆర్డీవో శీనానాయక్ ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ ద్వారా ప్రతీ సోమవారం మజ్జిగ, భోజనంపొట్లాలు, మంచినీటి సీసాలు పంపిణీ చేస్తున్నామని రెడ్ క్రాస్ చైర్మన్ దాకారపు రవిప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం రెడ్ క్రాస్ సభ్యులు, రక్తదాత పర్వతరెడ్డి వేణుగోపాలరావు సహకారంతో స్పందన అర్జీదారులకు భోజనపొట్లాలు పంపిణీ చేసారు. దాత వేణుగోపాల్ ను రవిప్రకాష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సిబ్బంది పద్మావతి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరుగుజ్జు మహిళకు బాసటగా నిలుద్దాం

-మడమనూరులో పొట్టి మహిళ జీవన చిత్రం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలంలోని మడమనూరు గ్రామంలో మరుగుజ్జు మహిళ జీవన శైలి భిన్నంగా కనిపిస్తుంది. అరు దుగా జన్మించే మరుగుజ్జుల పొట్టిగా ఉండడంతో వీళ్ళకు అన్నీ కష్టాలే. సినిమాల్లో పొట్టి వీరయ్యకు ఎక్కడలేని ప్రాధాన్యత ఉండేది. మరుగుజ్జు చూస్తేఅందరూ జాలి పడతారు .ప్రభు త్వం మరుగుజ్జులకు వికలాంగుల కోటలో పెన్షన్ ఇచ్చి చేతులు దులుపుకుం టుంది. వీరికి ప్రోత్సాహం ఆలంబనకరువ వుతుంది. వీరికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మడమ నూరు కొత్త రోడ్‌లో నివసిస్తున్న ఏటూరు వెంకటరత్నమ్మ తన బాబాయి ఇంట్లో ఉంటూ వృద్ధాప్యంలో ఉన్న తన తల్లి సుశీలమ్మను ఏటూరు వెంకటరత్నమ్మ చంటి బిడ్డల చూసుకుం టుంది. బాబాయ్ పం చలో ఉంటూ కేవలం పెన్షన్‌తోనే వెంకట రత్న మ్మ తల్లిని పోషించు కుంటూ జీవనం చేస్తోం ది. పొట్టిగా ఉండడంతో ఈమె జీవనశైలి చాలా ఇబ్బందిగా ఉంటుంది. బయట ప్రయాణాలు చాలా తక్కువ. బస్సుఎ క్కలేదు. బస్సు మెట్లు ఎత్తుగా ఉండడంతో వెంకటర త్నం నాలుగు అడు గులు పొట్టిగా ఉండ డంఎక్కడం చాలా కష్టం. వెంక టరత్నమ్మ జీవనశైలి చాలా ప్రత్యేకంగా కనిపిస్తుంది. ఆమె బ్రతుకుతెరువుకు ఎలాంటి ఆస్తులు పాస్తులు లేవు. పొట్టిగా ఉన్న వెంకటరత్నమును చూసి అందరూ జాలి పడతారే తప్ప ఆధారం చూపే వాళ్ళు లేరు.వెంకటరత్నం బ్యాంకులు స్వచ్ఛంద సంస్థలు ఉపాధి కల్పించేందుకుప్రయత్నించాలి.ఆమెకు ఎలాంటి పనులు చేయగలదో తెలుసుకొని ఆమెకు రుణ సహాయం చేస్తే తన కాళ్ళ మీద తాను నిలబడతానని వెంకటరత్నమ్మ చెబుతోంది. సెలబ్రి టీలుఇలాంటి వాళ్ళని కూడా దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కందుకూరు అభివృద్ధిపై

బహిరంగచర్చకు మేము సిద్ధం

ప్రజల సమస్యలపై ఏనాడైనా పోరాటం చేశావా ?

స్థాయికి మించి మాట్లాడొద్దని తూమాటికి హెచ్చరిక..

విశాలాంధ్ర - కందుకూరు : వైసీపీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు నిన్న చేసిన వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ నేతలు భగ్గుమన్నారు. కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, ఈ సాయంత్రం పార్టీ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు మాటాడుతూ ఎమ్మెల్సీ మాధవరావు అంటే తమకు గౌరవం ఉందని, కానీ నిన్న ఆయన మాట్లాడిన మాటలు బాధాకరమన్నారు. కందుకూరు నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసినట్లు గొప్పలు చెప్పుకోవడాన్ని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు గారు ఎంతో కష్టపడి తెచ్చిన ఏషియన్ పేపర్ పరిశ్రమను తరిమి కొట్టడమే మీరు చేసిన అభివృద్ధా ? చట్టాలన్నీ తుంగలో తొక్కి, ప్రకృతి సంపదను దోచుకోవడమే కాక, నకిలీ మద్యంతో లక్షల కోట్లు సంపాదించడమేనా మీరు చేసిన అభివృద్ధి ? అని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే కందుకూరు అభివృద్ధి జరిగిందని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధితోపాటు, కందుకూరు అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని, ఎప్పుడు ఎక్కడకు రావాలో చెప్పాలని తూమాటి మాధవరావుకు సవాల్ విసిరారు. కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో అన్యాయంగా కలిపితే, ప్రజల తరఫున ఎందుకు మాట్లాడలేదు ? అసెంబ్లీలో నువ్వు, మీ ఎమ్మెల్యే జీరో అవర్ లో మాట్లాడి, ఒక అర్జీ ఇచ్చి వస్తే సరిపోతుందా ? తర్వాత కొన్ని రోజులకు, జగన్మో హన్ రెడ్డి రామాయపట్నం వచ్చినప్పుడు కందుకూరు విషయంపై బహిరంగ సభలో ఎందుకు ప్రస్తావిం చలేకపోయారు ?, ఆ ధైర్యం దమ్ము మీకు లేదా ? అని మల్లేశ్వరరావు నిలదీశారు. కందుకూరులో జరుగుతున్న అక్రమాలు, అవినీతిపై ఎన్నో పోరాటాలు చేశామని, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశామని మల్లేశ్వరరావు తెలిపారు. అదృష్టం కలిసి వచ్చి ఎమ్మెల్సీ అయిన నువ్వు, ఏనాడైనా ప్రజా సమస్యలపై పోరాడావా ? అని ప్రశ్నించారు. కందుకూరు పట్టణంలో నీ సొంత స్థలం పై చూపించిన శ్రద్ధ, ఎప్పుడైనా ప్రజా సమస్యలపై చూపించావా ? అని ప్రశ్నించారు. కల్లిబొల్లి కబుర్లతో ప్రజలను ఆందోళనకు గురి చేయొద్దని, తమ పార్టీ నేతలను విమర్శించే స్థాయి తూమాటి మాధవరావుకు లేదని మల్లేశ్వరరావు అన్నారు. అమరావతి, పోలవరాన్ని సర్వనాశనం చేసిన ఘనత, రాష్ట్రాన్ని అడ్డగోలుగా పాలిస్తున్న ఘనత మీ జగన్ మోహన్ రెడ్డి ది కాదా అని ప్రశ్నించారు. నోటికి వచ్చినట్లు చంద్రబాబును మీ పార్టీ నేతలు విమర్శిస్తున్నప్పుడు నీ చెవులకు వినపడలేదా అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ అంశంలో మీరు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ఎవరూ నమ్మరని, సీమెన్స్ కంపెనీని బోగస్ కంపెనీగా పోల్చడం సరికాదని, అసలు సూట్ కేస్ కంపెనీలు, బోగస్ కంపెనీలన్నీ కనిపెట్టింది మీ నాయకుడేనన్న సంగతి మరిచిపోవద్దని మల్లేశ్వరరావు హితవు పలికారు. ఈ సమావేశంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షుడు వడ్డెళ్ళ రవిచంద్ర, పార్లమెంటు నాయకులు పసుపులేటి శ్రీనివాసులు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, వలేటివారిపాలెం మండల తెలుగు యువత అధ్యక్షుడు బద్దిపూడి శిఖామణి, ఉలవపాడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, దువ్వూరి రమేష్ పాల్గొన్నారు.

శ్రీ మల్లిఖార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానము

జొన్నవాడ క్షేత్రము, బుచ్చిరెడ్డిపాలెం(మం), ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.

సీల్డు టెండరు ప్రకటన

తేది: 15.10.2023 నుండి 24.10.2023 వరకు జరగనున్న శ్రీ దేవి శరన్నవరాత్రులు సందర్భంగా ఈ క్రింద కనబరిచిన వివిధ పర్యాట్లు చేయుటకు తేది:13.10.2023 మ. 12.00లకు దేవస్థాన కార్యాలయమునందు సీల్డు టెండరు స్వీకరించబడును.

వ.నెం.	వివరములు	ధరావత్తు	టెండరు తేది
1.	దేవస్థానం నందు విద్యుత్ దీపాలంకరణ	రూ.10,000/-	టెండరు సమర్పణ తేది 13.10.2023 ఉ. 11.00లోపు
2.	ప్రాకార మండపము చుట్టూ క్లాత్ పందిరి	రూ.10,000/-	
3.	అలంకారము స్టేజి, డ్రామా స్టేజి క్లాత్ పందిరి ఏర్పాటు	రూ.10,000/-	
4.	డ్రామా స్టేజీ ఏర్పాటు	రూ.10,000/-	

నోట్: టెండరు షెడ్యూలు తేది.13.10.2023 ఉ.10.30లోపు దేవస్థానం కార్యాలయము నందు రూ.500/-లు చెల్లించి పొందవచ్చును. పూర్తిచేసిన షెడ్యూలును తేది: 13.10.2023 ఉ. 11.00 లోపు ధరావత్తుతో పాటు దాఖలు చేయవలెను. టెండర్లు అదేరోజు మ. 12.00లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో తెరిచి తక్కువ టెండరు దారు పేరు ప్రకటించ బడును. టెండరులో పాల్గొనవారు హిందూ మతమునకు చెందిన వారై ఉండవలెయును. మిగిలిన వివరములు కార్యాలయము పనివేళలో అడిగి తెలుసుకొనవలెను.

పుట్టా సుబ్రమణ్యం నాయుడు, చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి

వి.గెలక్ష్మి, సహాయకమీషనరు, మరియు కార్య నిర్వహణ అధికారి